## ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




2లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## కరీంనగర్

### జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 6 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

- చిన్న పిల్లలకు ఫోన్ ఉంటేనే ముద్ద దిగేనా..?
- పిల్లలకు వ్యసనంగా మారిన ఫోన్..!
- ఫోన్, ట్యాబ్ వాడకంలో మునిగి తేలుతున్న బాలలు..!
- ముమ్మాటికీ తల్లిదండ్రులే కారణమా..?
- ఆట బొమ్మలకు బదులు సెల్ ఫోన్ ఇస్తున్న వైనం
- వినికిడి శక్తి పై ప్రభావం చూపుతుంది అంటున్న వైద్యులు..!
- పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తప్పనిసరి..



7లో..



# సెల్ ఫోన్ తో... బాల్యం బందీ..!

ప్రస్తుత ఆధునిక యుగంలో గజిబిజి జీవితాలలో ఎవరికి వారే... యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగరీత్యా, వృత్తిరీత్యా, కుటుంబ వ్యవహారంలో బిజీగా ఉండి చిన్న పిల్లలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అప్పట్లో పిల్లలు అందరూ సరదాగా కలిసి వీరి వీరి గుమ్మడి పండు, అష్టా చమ్మా, కైలాసం, తొక్కుడు బిల్లా, దాగుడు మూతలు ఇలా చాలా ఆటలు సరదాగా ఆడుతూ, నానమ్మ, తాతయ్య ఒడిలో కబుర్లు... కథలు వినేవారు. చందమామ రావే... జాబిల్లి రావే... కొండెక్కి రావే... గోగుపూలు తేవే... అంటూ గతంలో చిన్నారులకు గోరుముద్దలు తినిపించే వారు. అమ్మ లాలన... ప్రేమ అక్కడి నుండే అనుబంధంగా మారుతుంది. కానీ నేటితరం పిల్లలకు ఇవన్నీ పూర్తిగా దూరమ య్యాయి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయాయి. పిల్లలు అంతా టెక్నాలజీ తోనే స్నేహం చేస్తున్నారు. పుట్టి పుట్టగానే చిన్నారి చేతిలో సెల్ ఫోన్ పెడుతున్నారు. పైగా మావాడు ఫోన్ లేకపోతే అన్నం ముట్టుకోవడం లేదంటూ అదేదో గర్వంగా చెబుతుంటారు. తల్లిపాల కోసం ఏడవాల్సిన చిన్నారి చివరకు సెల్ ఫోన్ ను దూరం చేయగానే ఏడుస్తున్నాడు. ఇటువంటి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఎన్నో ఉన్నాయి. పిల్లలు సెల్ ఫోన్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వీలైనంతవరకు పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలి. తల్లిదండ్రులలో పూర్తిగా మార్పు రావాలి.

◆ కరీంనగర్ బ్యూరో / ఇల్లందు, ప్రజాజ్యోతి

## ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

### అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



2లో...





# ఫీజులు కడితేనే... అర్హత పత్రాలు..

- కోరుట్ల డిగ్రీ కళాశాలల యాజమాన్యలు



కోరుట్ల, నవంబర్ 05, ప్రజాజ్యోతి

చదువు అంటేనే డబ్బుగా మారిపోయిన దుస్థితి కోరుట్ల పట్టణంలో నెలకొంది. మూడు సంవత్సరాలు డిగ్రీ విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ ఇవ్వమని మొర పెట్టుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యలు మాత్రం ఫీజులు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని ఎద్దేవా చేయడం పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఇక్కడే ఆగిపోయేలా ఉందని బాధపడ్డ

మిగతా 2లో...

## ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

సమగ్ర సర్వేకు సంబంధించి ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సర్వే ఏర్పాట్లపై టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా ఇండ్ల జాబితా సిద్ధం చేసి, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయాలన్నారు. విధులు కేటాయించబడిన సూపర్వైజర్లు 10 శాతం ఇండ్లను తప్పక సందర్శించాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇండ్ల సర్వే తీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సేకరించిన సర్వే సమాచారాన్ని వెంట వెంటనే కంప్యూటర్లో నమోదు చేయాలని అన్నారు. ఇందు కోసం ఎంపీడీవోలు, అధికారులు కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను సమకూర్చుకోవాలని ఆదేశించారు. విధులు కేటాయించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వేకు కావలసిన స్టేషనరీని ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు. అధికారులు సంబంధిత ఇండ్ల వివరాలు ప్రజలందరికీ ముందస్తుగా తెలియ చేయాలని సూచించారు.సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలి

ప్రజా జ్యోతి: జగిత్యాల్, నవంబర్ 5

ప్రస్తుత సీజన్ లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ముందుగా రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రూల్స్ ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ రైస్ మిల్లులకు యధావిధిగా వర్తిస్తుందని తెలిపారు. గతంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో భాగంగా వారు చెప్పిన రూల్స్ ప్రకారం బ్యాంకు గ్యారెంటి వర్తిస్తాయని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ గతంలో చెల్లించాల్సిన బకాయి బిల్లును చెల్లింపు చేస్తామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో ప్యాడి దిగుమతి కెపాసిటీ బట్టి మిల్లర్లు రైతులకు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, DSO DMO, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫీజులు కడితేనే అర్హత పత్రాలు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

సంఘటన నెలకొంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..కోరుట్ల పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల యాజమాన్యుల ప్రవర్తనను పలువురు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పాసైన ధ్రువీకరణ పత్రాలు కావాలంటే ఫీజులు కట్టాలని ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదని దానికి మాకు సంబంధం లేదని మీరు డబ్బులు కడితేనే మీ పత్రాలు ఇస్తామని కళాశాల యాజమానులు విద్యార్థులకు చెప్పడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన విద్యార్థులు ఫీజులు అడుగుతున్నా కళాశాలపై చట్టాపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు కళాశాలల యజమానుల వారి వద్ద నుండి సర్టిఫికెట్స్ ఇప్పియాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారడం లేదు సర్టిఫికెట్స్ కోసం వెళ్లిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య ఉన్నతాధికారులు తమ సర్టిఫికెట్స్ ని విద్యార్థులకు అందించేలా చూడాలని పలువురు విద్యావంతులు కోరారు.

## చట్టాలపై అవగాహన సదస్సు

కరీంనగర్ క్రైం, నవంబర్ 05,ప్రజాజ్యోతి



మండలంలోని నగునూరు గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు, సైబర్ నేరాల గురించి, వినియోగదారుల రక్షణ చట్టం ఇతర చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కళాశాల లో అందుతున్న సౌకర్యాల గురించి తనిఖీ చేశారు, నాణ్యమైన సరుకులు అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు,

## పెన్షనర్స్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



హుజురాబాద్, నవంబర్5, ప్రజాజ్యోతి :

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర శాఖ ఆదేశానుసారము పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్ కోడెం కనకయ్యకు మెమోరాండం అందించారు.. అనంతరము టాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ పెండింగులో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటిస్తూ రెండవ పిఆర్సి ని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు..ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేసి ఈ హెచ్ ఎస్ స్కీం అమలుపరుస్తూ గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య,,సయ్యద్ మునీరుద్దీన్ బైరి ప్రకాష్, రాయికంటి కి రామకృష్ణయ్య, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, గౌరవాధ్యక్షులు శీలం మల్లేష్, గౌరీశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య, అబ్దుల్ రహీం, పాల్గొన్నారు..

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, నవంబర్5, ప్రజాజ్యోతి :

హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో పలు గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి సంక్షేమానికి తన ప్రాధాన్యతను ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూ ప్రజలకు తోడుగా నిలుస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని – వెంకటేష్, జమ్మికుంట మండలం ఎంపీపీ మమత – దుర్గాప్రసాద్, ఇల్లందకుంట, జమ్మికుంట మండల నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

జమ్మికుంట, నవంబర్5, ప్రజాజ్యోతి :

జమ్మికుంట పట్టణంలోని నాని మొబైల్ షాప్ పక్కన గల కత్మండీ శ్రీనివాస్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రాత్రి పేకాట స్థావరం పై జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి పోలీసు సిబ్బంది తో వెళ్లగా అక్కడ ఐదుగురు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా సీఐ వరగంటి రవి మాట్లాడుతూ పేకాట స్థావరం లో మొత్తం ఎనిమిది మంది ఉండగా కాట్మండి శ్రీనివాస్, మర్రి తిరుపతి, గజ్జెల్లి శ్రీనివాస్, బొమ్మరి ఆనంద్ బాబు, మహేష్ ఐదుగురు పట్టుపడ్డారని మిగిలిన ముగ్గురు శ్రీరామ్ రెడ్డి, సతీష్, గజ్జి గోపి ఇంటి వెనుక నుండి తప్పించుకున్నారని తెలిపారు.. పేకాట స్థావరంలో నగదు 30 వేల 680 రూపాయలు 4 మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. జమ్మికుంట మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సిఐ రవి హెచ్చరించారు...పట్టణ సీఐ వెంట హెడ్ కానిస్టేబుల్ మోహన్, సదయ్య, కానిస్టేబుల్ వేణు, హోంగార్డ్స్ యాకూబ్ లు ఉన్నారని తెలిపారు..

## మండల స్థాయి క్రికెట్ టోనీలో విజేతలుగా రేగుంట జట్టు

– రన్నర్ గా వి.వి రావుపేట్ జట్టు




మల్లాపూర్ అక్టోబర్ 05, ప్రజాజ్యోతి:

మల్లాపూర్ మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని విరాట్ కోహ్లీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అక్టోబర్ 29న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.కాగా వారం రోజులుగా సాగుతున్న టోర్నీలో వి.వి రావుపేట్ అలాగే రేగుంట జట్లు ఫైనల్ కి చేరుకొని ఫైనల్ మ్యాచ్ ఆడాయి.ఫైనల్ మ్యాచ్ లో రేగుంట జట్టు విజయం విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. రన్నర్ గా నిలిచిన వి.వి.రావుపేట్ జట్ల నిలిచింది. కాగా విన్నర్ అలాగే రన్నర్ జట్టులకి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ కప్ లు అందించారు. ఈ సందర్భంగా బైన ప్రశాంత మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీకాంత్, వినోద్, బర్గవ్, నాయకులు బిట్ల నరేష్, మాచర్ల దశరెడ్డి, క్రీడాకారులు, క్రీడ అభిమానులు పాల్గొన్నారు.

## తనుగుల గ్రామంలో ప్రారంభమైన వడ్ల కొనుగోలు కేంద్రం

జమ్మికుంట, నవంబర్5, ప్రజాజ్యోతి :



జమ్మికుంట మండలంలోని తనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభించారు.. తనుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెంకటేశ్వరరావు తో పాటు ముఖ్యఅతిథిగా జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే వడ్లని ఆరబెట్టుకుని తీసుకురావాలని తేమశాతం 17 లోపు ఉన్నట్లయితేనే కొనుగోలు చేయడం జరుగుతుందని ఏ గ్రేడ్ రకం క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు.. రైతులు పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు, అందించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు రామచంద్రం, వెంకట్ రావు, సంపత్, తిరుపతి రాజనర్సు, సంపత్ మాజీ ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు...

## కులగణన దేశంలోనే చారిత్రాత్మకం ఘట్టం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు

ఇల్లందకుంట, నవంబర్5, ప్రజాజ్యోతి :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు..రామారావు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు...ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు..

# మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**జమ్మికుంట, నవంబర్5,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని బాలుర వసతి గృహంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి, ఎస్టి ,బీసీ ,మైనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40% డైట్ , కాస్మోటిక్స్ చార్జీలను పెంచిన సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ




మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు ఎం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిన నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు, రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు... ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండి సలీం, ఎగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర,పోతుల శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరు రాజమౌళి,గొట్టే ప్రభుదాస్, చెంచల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,బిసాడి వంశీ, గడ్డం రమేష్,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్,ఉప్పుల సాంబశిరెడ్డి, అలీమ్ ,లోకిని అంజి,పనికెల శ్రీకాంత్,కొండ రాజు,జీయాఉల్అలీ,శ్రీను,రాకేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండవ విడత నిధుల మంజూరు కోసం మంత్రి కి వినతి పత్రం

**జమ్మికుంట, నవంబర్5,ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు రావలసిన దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతిపత్రం అందజేశారు.. ఈసందర్భంగా రాచపల్లి సాగర్ మాట్లాడుతూ రైతులకు దళిత బంధు రెండో విడత నిధులు రాక షాపుల అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని మంత్రి చొరవ తీసుకొని రెండో విడత నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశామని మంత్రితోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతం లను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు..నియోజవర్గంలో దళితుల అకౌంట్ లో డబ్బులు జమా చేయగా ఫస్ట్ విడుతగా షాపులు పెట్టుకున్నవారికి రూ.5లక్షలు మంజూరు చేయగా మిగిత రెండో విడుతగా 5,600 కుటుంబాలలో రూ.4లక్ష ల,90వేలు వుండగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రెండో విడుత అగడం జరిగిందని అన్నారు..ఇప్పటికైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హుజురాబాద్ నియోజవర్గంలో రెండో విడుత దళిత బంధు రాని లబ్ధిదారులకు మంజూరు చేసి దళితుల ప్రక్షన కాంగ్రెస్ ప్రభుత్వం



వుందని కోరినట్లు తెలిపారు.. ఇదే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు.....ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, మండల నాయకులు బండారి ప్రశాంత్, రాచపల్లి అశ్విన్, రాసపల్లి గణేష్, సిరి కొండ రమేష్, రాచపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మలను ఒకే కులస్తులుగా పరిగణించాలి

## మీడియా సమావేశంలో విశ్వకర్మ సంఘాల నేతలు...

**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:**

తెలంగాణలో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ కులగననలో విశ్వబ్రాహ్మణ , విశ్వకర్మ లను కులంగా కాకుండా వృత్తులుగా విడదీయడం సరికాదని, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ లను ఒకే కులస్తులుగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వకర్మ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ వేములవాడ ద్రోణాచారి , విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు, జిల్లా కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం , బీసీ కమిషన్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను వంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విశ్వబ్రాహ్మణలను ఒకే కులస్తులుగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కుల గణన ఫార్మాట్లో జరిగిన పొరపాటును వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయ వృత్తులైన కమ్మరి – వడ్రంగి – ఇత్తడి – శిల్పి – స్వర్ణకార వృత్తులను నిర్వహిస్తున్న వారందరినీ ఒకే జాతులుగా గుర్తించాలని కోరారు . ఇది విశ్వబ్రాహ్మణల ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలుపుతూ, పొరపాట్లను సరిదిద్దకుండా కుల గణన జరిపితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రాష్ట్రమంతా నిరసనలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. మీడియా సమావేశ అనంతరం విశ్వకర్మ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి సర్వే ఫార్మేట్ లో జరిగిన పొరపాట్లను వివరించి వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం



నగర కన్వీనర్ తిప్పారావు శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు హయగ్రీవ చారి , జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్ , జిల్లా వోప అధ్యక్షులు గద్దె సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య , వివా జిల్లా అధ్యక్షులు గద్దె జగదీశ్వరాచారి , విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి బ్రహ్మాచార్యులు , విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘము జిల్లా అధ్యక్షులు తోవిటి సదానందం , విశ్వకర్మ వేదిక బాధ్యులు శ్రీమంతుల సదానంద్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చామనపల్లి లక్ష్మీ – శంకరాచారి , ఎలక్ట్రికల్ అండ్ వైన్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితోజు పవన్ కుమార్ ,జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కో–కన్వీనర్స్ కనపర్తి సత్యనారాయణ, నాగసముద్రము శ్రీనివాస్ ,ఉప్పుల సురేష్ చెల్లోజు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**చొప్పదండి,నవంబర్ 5 (ప్రజాజ్యోతి ):**

చొప్పదండి రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రవేత్తల ద్వారా వరి పంటలో కలుపు యాజమాన్యం పద్ధతులను వివరించారు. కలుపు మందులు వాడే విధానం, యాసంగి కాలంలో ఆరుతడి పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలి



**చొప్పదండి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):**

10లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన చొప్పదండి మున్సిపాలిటీ వాటర్ ప్లాంట్ మూలన పడటం శోచనీయమని, వెంటనే తిరిగి ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు. కాగా అంబేద్కర్ చౌరస్తాలో చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉందని మున్సిపల్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి సాయిబాబా టెంపుల్ క్రాసింగ్ వరకు చెత్తకుప్పలను మున్సిపల్ సిబ్బంది తీయడం లేదని అన్నారు. దీంతో విపరీతమైన దోమలు తయారయ్యాయని ఆస్పత్రుల పాలు కావాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పటికైనా చెత్త కుప్పలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టిసి కార్మికులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి

## పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఆర్టీసీ జేఏసీ వినతి



**గోదావరిఖని , నవంబర్ 5(ప్రజాజ్యోతి )** ఆర్టిసి కార్మికులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ ని కలిసి వినతి పత్రం అందజేశారు.కండక్టర్,డ్రైవర్లకు సంపూర్ణమైన ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రంలో కోరారు.గవర్నమెంట్ నామ్స్ ప్రకారం డ్రైవర్లకు బ్రీత్ అనాలసిస్ 30శాతంగా నిర్ణయించాలని,చనిపోయిన లేదా మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు రెగ్యులర్ ప్రతిపాదన కింద ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని,వివిధ కేసుల్లో సస్పెండ్, రిమూవ్ అయిన కార్మికులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని,గ్యారేజ్ కార్మికులకు సరిపడ పనిముట్లను సమకూర్చాలని,వారి పై అధిక పని భారాన్ని తగ్గించాలని వినతి పత్రం లో డిమాండ్ చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో జె ఏ సీ నాయకులు వంగర శ్రీనివాస్, కొమ్ము కొమురయ్య,మాతంగి తిరుపతి, కే.శ్రీనివాస్,ఎస్.లింగయ్య,ఎం.లింగయ్య,కే.రమేష్,జి.రమేష్,టి.శ్రీనివాస్,బి.దేవేందర్, ఏ ఎన్.రావు,వీఎస్ కుమార్,పి.ప్రసాద్ పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ కొరకు సేవ కేంద్రం ఏర్పాటు




**జమ్మికుంట, నవంబర్5,ప్రజాజ్యోతి:**

ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖయందు రైల్వే పెన్షనర్స్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట శాఖ అధ్యక్షుడు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం 3.0 ప్రైస్ అదేంటికేషన్ టెక్నాలజీ ప్రమోషన్ లో భాగంగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని పెన్షనర్స్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమం సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.. ప్రతి ఒక్క రైల్వే విశ్రాంత ఉద్యోగి కి తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకులోకి వెళ్లి ఇబ్బందులు పడకుండా నేరుగా కార్యాలయానికి వస్తే వేలిముద్రలు స్వీకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేస్తామని, ఒకవేళ ముఖం సరిగా రాక వేలిముద్రలు పడని వారికి మాన్యువల్ గా రాసి బ్యాంకులకు పంపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా 96 సంవత్సరాల వయసు గల మాణిక్యాలరావుకు, 83 సంవత్సరాలు గల విద్యాసాగర్ కు లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేశామని తెలిపారు. నవంబర్ 30 లోపు ప్రతి ఒక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగి లైఫ్ సర్టిఫికెట్ బ్యాంకులలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటస్వామి, సెక్రటరీ మొయినుద్దీన్, మల్లేశం, ట్రెజరర్ విద్యాసాగర్, జాయింట్ ట్రెజరర్ ఖాదర్ ఖాన్, పరశురాములు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబ దుస్థితికి మీరే కారణం

### – ఎమ్మెల్యే సంజయ్ ని నిలదీసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతి**



కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీం పట్నం మండలమ్ మూలరాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ కుటుంబ దీన పరిస్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో మూలరాంపూర్ గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ సుంచు సంతోష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని అప్పులు చేసి మరీ గ్రామాభివృద్ధి చేసి అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం యావత్ ప్రజలందరికీ తెలుసునని అన్నారు ప్రొసీడింగ్ లు మాత్రమే ఇచ్చి బిల్లులు ఇప్పించకుండా చేతులు దులుపుకున్న అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు మీరు చెల్లించని పెండింగ్ బిల్లులు ఇప్పుడు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్లతో కలిసి పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవివేకానికి నిదర్శనమని ప్రజలు అంత గమనిస్తున్నారని తగిన సమయంలో కర్ర కాల్చి వాత పెడతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఏ సర్పంచ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయో ఒకసారి చెప్పే ధైర్యం ఉందా సంజయ్ నీకు అని సూటిగా ప్రశ్నించారు త్వరలోనే మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గుర్తు చేశారు.

# అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డీఆర్ఓ, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. డి ఆర్ వో మాట్లాడుతూ ఈనెల 4 నాటికి ఆయా జిల్లాల్లోని 271 మండలాల్లో 2,60, 044 మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుంచి ఆఫ్ లైన్ లో 210, ఆన్ లైన్ లో 58657 మొత్తం 58,867 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల కు సంబంధించి 271 మండలాల్లో 18913 మంది నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి 2959 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు నమోదులో తలెత్తుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పరిష్కరిస్తామని డీఆర్ఓ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ ఉన్నచోట దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్ చారి(కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), సిరిసిల్ల అంజయ్య( బీఎస్పీ ),నాంపల్లి శ్రీనివాస్(బిజెపి), ఎం వాసుదేవ రెడ్డి సిపిఐ (ఎం), కళ్యాణపు ఆగయ్య (టీడీపీ),వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెరిగిన రేట్లకు అనుగుణంగా భూములకు పరిహారం ఇవ్వాలి

- ★ ఎంత ఇస్తారో క్లారిటీ లేకుండా గ్రామసభ నిర్వహిస్తే ఎలా అంటూ రైతుల ఆందోళన...
- ★ రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం..
- ★ గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్..





**చిగురుమామిడి నవంబర్ 05:(ప్రజాజ్యోతి )**

గౌరవెల్లి ప్రాజెక్టులో కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ప్రస్తుతం ఉన్న రేట్లకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని ,పాత పద్ధతిలో నష్టపరిహారం ఇస్తే తాము తీవ్రంగా నష్టపోతామని బాధిత రైతులు మంగళవారం జరిగిన గ్రామ సభలో అధికారులను విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్ పై గ్రామసభ నిర్వహించారు .ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కెనాల్ లో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు ఎంత ఇస్తారో చెప్పకుండా గ్రామ సభ నిర్వహించి సంతకాలు పెట్టమంటే ఎలా పెడతామంటూ మొదటగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం చేపట్టిన సర్వేకు అనుగుణంగా రైతులు సహకరించాలని,రైతులు సహకరిస్తే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.నవాబుపేట గ్రామ పరిధిలో కాలువల నిర్మాణం కోసం 44ఎకరాల భూమిని సర్వే చేశామని అధికారులు పేర్కొన్నారు.ప్రథమ దశలో గ్రామసభ ఏర్పాటు చేసి ఎవరైతే రైతులు భూములు కోల్పోతున్నారో వారి పేర్లను చదువుతూ ఆయా సర్వే నెంబర్లలో ఎవరి భూమి ఎంత పోతుందో,పోయిన భూముల్లో రైతులకు సంబంధించిన బావులు, చెట్లు,షెడ్లతో పాటు పేర్లు తప్పుగా నమోదు అయిన వారివి సరిచేసి రాసుకున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ కిరణ్ ప్రకాష్ తెలిపారు.గ్రామ సభలో కేవలం రైతుల నుండి అభిప్రాయాలు,తప్పుగా నమోదైన వివరాలు మాత్రమే సేకరించి సరిచేశామని,మరోసారి పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని చెప్పారు.కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసిస్తే పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, స్పెషల్ డిటి నిఖిల రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం





**కోరుట్ల నవంబర్ 5 ప్రజాజ్యోతి**

అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న–2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు.అన్నిదానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందే రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, వయో వృధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును నీరు కారుస్తున్నారు

## కేసు నుండి నిందితులను తప్పించే ప్రయత్నం డబ్ల్యూజేఐ నేతలతో కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాపనచేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్టసుదర్శన్‌కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు.ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పోయిందన్నారు.తనపై జరిగిన హత్యోదంతంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకుసూచన చేయాలని సుదర్శన్‌కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్,టి సత్యనారాయణ, దారంజగన్నాథరెడ్డి,ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ తదితరులతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు.అక్టోబర్ 17న తనపై జరిగిన దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయనిసుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేంకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు.ఎమ్మెల్యే సమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈకేసులో ఏ-8గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తనపై దాడికి సంబంధి స్పష్టమైన ఆధారాలు వీడియో ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ,అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకువస్తున్నారనిసుదర్శన్ఆరోపించారు.తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ బాధ్యత డిఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యతను విస్మరించారని అన్నారు.సమాజంలో జరిగే తప్పులను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఏకంగా దాడులు, హత్యా యత్నాలు జరుగుతున్నా, అందుకు సంబంధించిన వీడియోలు కళ్ల ముందు కనబడుతున్నా అధికార ఎమ్మెల్యే అండదండలు, పోలీసు ఉన్నతాధికారుల ఆశీస్సులతో తనపైజరిగినహత్యకేసునీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్రమంత్రికి తెలిపారు. కేసులో పేర్కొన్న నిందితుల ఫోన్‌డేటా పరిశీలిస్తే...వారికిఅండగా ఉన్న రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారుల పాత్ర బయట పడుతుందని,కనుక ఆదిశగా విచారణ జరిగేలా చూడాలని సుదర్శన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

# 6గ్యారంటీలు అమలు చేయటంలో కాంగ్రెస్ విఫలం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య

**గోదావరిఖని, నవంబర్ 5(ప్రజాజ్యోతి )**

6 గ్యారంటీలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ఆరోపించారు.మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోనీ శ్రామిక భవన్‌లో సిపిఎం పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు ఫ్రీ బస్సు పథకం తప్ప ఇచ్చిన 6 గ్యారంటీలో ఏవి కూడా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు.రైతులకు,వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేయకుండా సింగరేణి సంస్థకే అప్పగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలనీ,ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చేయలేదని,వెంటనే ఆదిశగా ప్రభుత్వం కృషి చేయా లని,రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషిచేయాలని, ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమాలలో ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించే విధంగా పోరాటాలు నిర్వహించాలని,ప్రైవేటీకరణ ఆపాలని,



కాంట్రాక్టు కార్మికులందరికీ రెగ్యులరేషన్ చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని,సింగరేణి ఉద్యోగస్తులు అందరికీ సొంతింటి పథకం అమలు చేయాలని,ప్రతి సింగరేణి ఉద్యోగస్తుల కుటుంబానికి 250 గజాల స్థలం కేటాయించి రూ.30 లక్షల వడ్డీ లేని రుణం యాజమాన్యం ఇవ్వాలని,కార్మిక వాడలలో మంచినీటి సౌకర్యం రోడ్లు,డ్రైనేజీ రోడ్లు తదితర సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.ముత్యంరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జ్యోతి,రాష్ట్రకమిటీసభ్యులు భూపాల్ , పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మహేశ్వరి,ఎం.రామాచారివేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండే శ్రీనివాస్,మేదరి సారయ్య,బి.గణేష్,ఎస్.రవీందర్,కే.అశోక్ పాల్గొన్నారు.

# పోచమ్మ దేవస్థానంలో సిసి ప్లాట్ ఫాం నిర్మాణ పనులకు శంకుస్థాపన

## మున్సిపల్ చైర్మన్ గందె రాధిక – శ్రీనివాస్

**హుజురాబాద్, నవంబర్5,ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ పట్టణంలో పోచమ్మ దేవస్థానంలో గర్భగుడి ప్రాంగణంలో సీసీ ఫ్లాట్ ఫారం అభివృద్ధి పనులను హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక – శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధి పనులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్, 5 వ 4వ వార్డు కౌన్సిలర్లని శాలువతో సన్మానించారు. చైర్మన్ గందే రాధిక మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ఉన్న ఏకైక పోచమ్మ దేవస్థానం అని ఈ దేవస్థానంలో రోజు రోజుకి భక్తుల తాకిడి పెరుగుతున్నందున దానికి అనుగుణంగా మున్సిపల్ పాలకవర్గం సహకారంతో దశల వారిగా మరింత అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ ఏ ఈ, కౌన్సిలర్లు ముత్యం రాజ్,అపరాజ ప్రతాప్,తిరుమాల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**చొప్పదండి, నవంబర్ 5( ప్రజా జ్యోతి ):**

కృష్ణవేణి హైస్కూల్లో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మంగళవారం చొప్పదండి అగ్నిమాపక అధికారులు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరును విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలు ఎలా అరికట్టాలన్న విషయంపై అవగాహన కల్పించారు. చొప్పదండి ఫైర్ స్టేషన్ అధికారి కిషన్, స్కూల్ ప్రిన్సిపల్ సాంబరాజు, ఇన్చార్జ్ శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

## – టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

**కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతి**



స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హై కోర్టు తీర్పుకు కట్టుబడి అనుగుణంగా సామాజికంగా, ఆర్థికపరంగా వెనుకబాటుతనానికి గురవుతున్న బలహీనవర్గాలకు రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం డె డికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాల సేకరణలో ఏలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు ఉండకూడదనే ఉద్దేశ్యం తో ఏలాంటి భేషజాలకు పోకుండా హైకోర్టు సూచనల మేరకు సిఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వానికి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందనీ టిపిసిసి రాష్ట్రకార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ మార్కెట్ చైర్మన్ లకు సన్మానం

**సుల్తానాబాద్ నవంబర్ 5(ప్రజా జ్యోతి )** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు ను మంగళవారం సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, అధికారులు, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. గతంలో స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులుగా పని చేసిన ఉన్న అనుభవంతో మండల అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్, ప్రకాష్‌రావు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్,ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఈజీఎస్ ఏపిడి సత్యనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, ఈజీఎస్ ఎస్ఆర్ పి, కార్యాలయ సూపరిండెంట్ ఫక్రుద్దీన్, బాబా సార్, సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన డిఇఓ

– టే డెక్స్ పై విద్యార్థులను అడిగిన డిఇఓ

– విద్యార్థిని సింధుకు వంద రూపాయల పురస్కారం అందించిన డి ఈ ఓ




చొప్పదండి ,నవంబర్ 5(ప్రజా జ్యోతి ):

జిల్లా విద్యాశాఖ అధికారి సి హెచ్ వి జనార్దన్ రావు మంగళవారం చొప్పదండి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ పాఠశాలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ భాష విషయపరంగా నిర్వహిస్తున్న కార్యక్రమం గురించి పలు ప్రశ్నలను అడిగారు. విద్యార్థులు చెప్పిన జవాబులకు అలాగే ఇంగ్లీష్పై విద్యార్థులకు ఉన్న పట్టును పరీక్షించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థిని సింధు ఇంగ్లీష్ లో చెప్పిన సమాధానాలు పటించిన విధానానికి సంతృప్తి చెందిన డీఈఓ, ఆమెను అభినందించి తన జేబులోంచి వంద రూపాయలు తీసి ఆమెకు పురస్కారంగా అందించారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ మహేష్, శ్రీనివాస్ , బల్మూరి పల్లవి, తిరుపతి, ముకుంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుని కి సన్మానం



కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతి

మానవహక్కుల సంఘం రాష్ట్రఅధ్యక్షునిగా ఎన్నికైనటువంటి నన్నపనేని సేనాపతి రాజ్ ని మిత్రులుఘనంగా సన్మానించరు. ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రంజిత్, బిజెపి సీనియర్ నాయకులు గిన్నెల అశోక్, భీమనతి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు గుర్రాల ప్రవీణ్, బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, శ్రీనివాస్ ,సాయి ,ప్రభాకర్, ఇరవేణి నర్సయ్య, కొండన్న, కలికోట మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## అనారోగ్యంతో ఉన్న మహిళ వద్దకే వెళ్లి రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు

చొప్పదండి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):



అనారోగ్యంతో ఉన్న మహిళ వద్దకే వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు రెవెన్యూ అధికారులు. వివరాల్లోకి వెళ్తే చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన జెరిపోతుల లక్షి తన కుమారులకు గిఫ్ట్ డీడ్ చేయడానికి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేశారు. తన పేరున ఉన్న ఒక ఎకరం 20 గుంటల భూమిని తన నలుగురు కుమారులకు గిఫ్ట్ డీడ్ చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే లక్షి అనారోగ్యం పాలై మూడు నెలలుగా మంచానికే పరిమితమయ్యారు. బాధిత మహిళ, తన కుమారుల సమస్యను అర్థం చేసుకున్న రెవెన్యూ అధికారులు లక్ష్మీ ఇంటికి వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి చేశారు. తహసిల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ నాగరాజు, ధరణి ఆపరేటర్లు మౌనిక, స్వామి, మహమ్మద్ జమీల్ పాల్గొన్నారు. కాగా రెవెన్యూ అధికారుల చొరవను పలువురు అభినందించారు.

# చేతి వృత్తుల వారికి వరం లాంటి విశ్వకర్మ యోజన

జమ్మికుంట లో విజయవంతంగా కొనసాగుతుంది.

పథకం అమలులో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో జమ్మికుంట

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..





జమ్మికుంట, నవంబర్5,ప్రజాజ్యోతి:

దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చేతి, కుల వృత్తిల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం బిజెపి మోడీ ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు.. .గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు...చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసే వారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్డ్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైన్లకు రోజువారిగా 500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి 15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బి జెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరు పా రాణి, పొన్నగంటి రవి, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

పది నెలల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ చీకటి నగరంగా మారిందని ధ్వజం

ప్రజలను ఇబ్బందులు పెట్టి సంతోషపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమా

ప్రజలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది

కరీంనగర్ అభివృద్ధి పై అటు కేంద్ర మంత్రి బండి ఇటు రాష్ట్ర మంత్రి పొన్నం చొరవ చూపాలి

బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం స్వరాష్ట్రంలో పండుగలను గొప్పగా నిర్వహించిందని కాంగ్రెస్ పాలనలో పండుగల ప్రభావం లేకుండా పోయిందన్నారు.దీపావళి పండుగవేళ దక్షిణ భారతదేశంలో రెండవదైన తీగెల వంతెన చీకట్లో మగ్గిపోయిందన్నారు.తీగలవంతెన పై ఉన్న ఎల్ ఈడీ లైట్లు రోడ్డుకు ఇరువైపులా ఉన్న లైట్లు చెడిపోతే పట్టించుకునే వారు లేకుండా పోయారని,ఎన్టీఆర్ విగ్రహం నుండి ఒద్యారం వరకు ఏర్పాటు చేసిన లైట్లలో సగం వెలగడం లేదని బాధపడ్డారు.ఆహ్లాదకరమైన వాతావరణం కోసం మా టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలో 14 జంక్షన్లను నాతన ఫౌంటెన్ లతో గొప్పగా అభివృద్ధి చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోయిందన్నారు.కొత్తగా మంజూరు చేసి ఏర్పాటు చేయడం మాట పక్కన పెడితే ఉన్నవాటికి మరమ్మత్తులు చేయించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయిందని మండిపడ్డారు.మేము కొత్తగా ఏర్పాటు చేయమని చెప్పడం లేదు, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నామన్నారు.నగరంలోని ఆర్ అండ్ బి రోడ్లు చెడిపోతే చివరకు మరమ్మత్తులు కూడా చేయించలేని పరిస్థితిలు నెలకొన్నాయన్నారు.స్వరాష్ట్రంలో అటు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటు మాజీ మంత్రి గంగుల కరీంనగర్ నగరాన్ని హైదరాబాదు తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దితే గడిచిన 10 నెలల పాలనలో కాంగ్రెస్ చీకటి నగరంగా తీర్చిదిద్దిందన్నారు.మరమ్మత్తులపై అధికారులను ప్రశ్నిస్తే డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదన్నారు.కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయిందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయిందని కానీ ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేక పోవడం సిగ్గుచేటన్నారు.కరీంనగర్ ప్రజలు చీకట్లో మగ్గిపోతుంటే అటు కేంద్రానికి చెందిన,ఇటు రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారన్నారు.ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సంతోషపడడమే పాలకుల ధ్యేయమా అని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇద్దరు చొరవ చూపాలని తక్షణమే స్పందించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.లేనిచో బిఆర్ఎస్ పూనుకొని శ్రమదానం చేసి రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చుతామని, ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ,బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ 55 డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ గారు బిఆర్ ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడబోయిన శ్రీనివాస రెడ్డి,అను మల్ల ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# సెల్ ఫోన్ తో... బాల్యం బందీ..!



**చిన్న పిల్లలకు ఫోన్ ఉంటేనే ముద్ద దిగేనా..?**

**పిల్లలకు వ్యసనంగా మారిన ఫోన్..!**

**ఫోన్, ట్యాబ్ వాడకంలో మునిగి తేలుతున్న బాలలు..!**


**ముమ్మాటికీ తల్లిదండ్రులే కారణమా..?**

**ఆట బొమ్మలకు బదులు సెల్ ఫోన్ ఇస్తున్న వైనం**

**వినికిడి శక్తి పై ప్రభావం చూపుతుంది అంటున్న వైద్యులు..!**


**పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తప్పనిసరి..**

**ప్రస్తుత ఆధునిక యుగంలో గజిబిజి జీవితాలలో ఎవరికి వారే... యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగరీత్యా, వృత్తిరీత్యా, కుటుంబ వ్యవహారంలో బిజీగా ఉండి చిన్న పిల్లలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అప్పట్లో పిల్లలు అందరూ సరదాగా కలిసి వీరి వీరి గుమ్మడి పండు, అష్టా చమ్మా, కైలాసం, తొక్కుడు బిల్లా, దాగుడు మూతలు ఇలా చాలా ఆటలు సరదాగా ఆడుతూ, నానమ్మ, తాతయ్య ఓడిలో కబుర్లు... కథలు వినేవారు. చందమామ రావే... జాబిల్లి రావే... కొండెక్కి రావే... గోగుపూలు తేవే... అంటూ గతంలో చిన్నారులకు గోరుముద్దలు తినిపించే వారు. అమ్మ లాలన... ప్రేమ అక్కడి నుండే అనుబంధంగా మారుతుంది. కానీ నేటితరం పిల్లలకు ఇవన్నీ పూర్తిగా దూరమయ్యాయి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయాయి. పిల్లలు అంతా టెక్నాలజీ తోనే స్నేహం చేస్తున్నారు. పుట్టి పుట్టగానే చిన్నారి చేతిలో సెల్ ఫోన్ పెడుతున్నారు. పైగా మావాడు ఫోన్ లేకపోతే అన్నం ముట్టుకోవడం లేదంటూ అదేదో గర్వంగా చెబుతుంటారు. తల్లిపాల కోసం ఏడవాల్సిన చిన్నారి చివరకు సెల్ ఫోన్ ను దూరం చేయగానే ఏడుస్తున్నాడు. ఇటువంటి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఎన్నో ఉన్నాయి. పిల్లలు సెల్ ఫోన్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వీలైనంతవరకు పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలి. తల్లిదండ్రులలో పూర్తిగా మార్పు రావాలి.**



◆ కరీంనగర్ బ్యూరో / ఇల్లందు, ప్రజాజ్యోతి

పుట్టినప్పటి నుండి అమ్మ సాంగత్యంలో మాటలు, నాన్న చేయి పట్టుకొని అడుగులు వేయటం నేర్చుకునే బాబు, పాప ఇప్పుడు తల్లిదండ్రులకు కాకుండా సెల్ ఫోన్ లకు దగ్గరవుతున్నారు. పిల్లవాడు ఏడిస్తే చాలు వాడు ఏది ఇస్తే ఏడుపు మానేస్తాడో అదే ఇస్తున్నారు. అదేంటో అందరికీ తెలిసిందే... సెల్ ఫోన్... పైగా మా అబ్బాయి ఫోన్ ఆఫ్ చేసి ఆన్ చేస్తాడు.. ఆటలు ఆడతాడు... మాకు కూడా చేతకాదు.. ఎన్ని తెలివితేటలు అంటూ తల్లిదండ్రులు తమ పిల్లల గురించి గొప్పగా చెబుతూ మోసపోతుంటారు. సోషల్ మీడియాతో ఎన్ని ప్రయోజనాలున్నాయో... దుష్ఫలితాలు అంతకుమించి ఉన్నాయనేది వాస్తవం. ఇప్పటికే అనేక సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ మాధ్యమాల ఉచ్చులో బాల్యం బంధీ అవుతుంది. ఇదే పెద్ద ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఐదేళ్ల లోపు చిన్నారులు సైతం సెల్ ఫోన్ అలవాటు పడడంతో మాటలు ఆలస్యానికి కారణాలుగా వీటిని నిర్ధారించారు. పుట్టినప్పుడు నుండి ఐదేళ్ల లోపు ప్రతి చినారులోనూ ఒక నిమిషానికి 7 న్యూరాన్లు ఒకదానికి ఒకటి సంబంధం ఏర్పరుచుకుంటున్నాయి. ఇది ఏర్పరచుకున్న సమయంలో అవి మెదడులో వీరికి శక్తికి, మాట్లాడడానికి అవసరమైన వాటిని అభివృద్ధి చేస్తాయి. ఈ ఐదేళ్లలోపే అవి పెరిగే క్రమంలో అతడు చూస్తున్న దానిని గ్రహించాలని ప్రయత్నం చేస్తాడు. ఈ గ్రామంలో ఫోన్ ఇస్తే ఫోన్ లో వినబడే మాటలు వింటాడు. కానీ పెదాల కదలికలను గుర్తించలేడు. దీంతో వినికిడి శక్తి మామూలుగానే ఉంటుంది. దానిని మాటలుగా మార్చే ప్రక్రియ ఎదగదు.



### స్మార్ట్ సెల్ ఫోన్ లేనేది రోజు గడవదు

ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్ ఫోన్ అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్ ఫోన్ లేనిదే రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. నిదుర లేచినప్పుటి, నిద్రకు ఉపక్రమించే వరకు ప్రక్కన స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందే. సగం పనులు దీనితోనే అవుతున్నాయంటే మాటలు కాదు. ఒకవైపు స్మార్ట్ ఫోన్ తో ఎన్ని ఉపయోగాలున్నాయో.. అంతకుమించి సమస్యలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలపై సెల్ ఫోన్ పెను ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం 99 శాతం మంది చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. చిన్నపిల్లలు ఈ ఫోన్ ల వల్ల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని కొన్ని అధ్యయనాల్లో తేలింది.





### వినికిడి శక్తిపై ప్రభావం

జంతువుల నుండి మనుషులను వేరు చేస్తుంది కేవలం మాటే..! అదే మాటనే భాషగా మార్చుకొని మానవుడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఈమాటకు ప్రధాన కారణం వినికిడి శక్తి. ఈ వినికిడి శక్తి అనేది చిన్నారుల్లో ఐదేళ్ల లోపే పూర్తిస్థాయిలో ఏర్పడుతుంది. ఈ ఐదేళ్ల లో దీని ద్వారానే మాట వస్తుంది. అనేక లోపాల కారణంగా చిన్నారుల్లో వినికిడి శక్తి కోల్పోతున్నారు. కానీ అన్నీ ఉండి వినికిడి శక్తి సక్రమంగా ఉండి మా అబ్బాయికి ఐదేళ్లు వచ్చినా మాటలు రావడం లేదంటూ వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో తల్లిదండ్రులు వెళ్తున్నారు. వారిని అన్ని రకాలుగా పరీక్షించిన వైద్యులు ఏ లోపం లేదని వినికిడి శక్తి 100 శాతం సక్రమంగా ఉందని చెప్పి వారు కూడా మాటలు ఎందుకు రావడం లేదని దానికి కారణాలు వెతుకుతున్నట్లు తెలుస్తుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమందికి ఈఎన్టి వైద్యుల వద్దకు వచ్చిన సమస్యలతో పరిశోధించిన శాస్త్రజ్ఞులు నిర్ధారించిన విషయం ఒకటే అదే స్మార్ట్ ఫోన్...

### బుద్ది మాంద్యానికి కారణం..

మాటలు ఆలస్యం అయినవారు భవిష్యత్తులో బుద్ధి మాంద్యానికి కూడా కారణం అవుతారని హెచ్చరిస్తున్నారు. అందువలన ఐదేళ్ల లోపు చిన్నారులకు ఎటువంటి స్మార్ట్ ఫోన్, వీడియో ప్లేయర్, కంప్యూటర్ చూసే అవకాశం ఇవ్వవద్దని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు రేడియో మాగ్నెటిక్ ఫ్రీక్వెన్సీ కారణంగా సెల్ ఫోన్ వింటే ఐదేళ్ల లోపు చిన్నారులలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కణితలు ఏర్పడుతాయని హెచ్చరిస్తున్నారు. కానీ అవన్నీ భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలు. ప్రస్తుతం ఫోన్ తో ప్రమాదం ఇప్పటికప్పుడే పొంచి ఉంది.



### మెదడుపై ప్రభావం...

పిల్లవాడు సాధారణంగా ఏడు గంటలు మెలకువగా ఉంటాడు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయినా గ్రహణ శక్తి ఉండే సమయం 7 గంటలు. ఈ 7 గంటల్లో రెండు గంటలు టచ్ ఫోన్ ఇచ్చిన సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడుపై ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ ఏడు గంటలకు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నారి కొత్త విషయాన్ని మాట్లాడడానికి ప్రయత్నించడు. అదే మాటలు ఆలస్యం రావడానికి కారణమవుతుంది.

### గుర్తించడం ఎలా...!

చిన్నారి టచ్ ఫోన్ కు బానిస అయ్యాడని గుర్తించాలి. దీనికి ఒకటే మార్గం... పిల్లవాడి నుంచి ఫోన్ తీసుకోగానే అసాధారణ ప్రవర్తనకు దిగుతాడు. మామూలుగా పిల్లలు ఏడుస్తారు.. కానీ ఈ లక్షణాలు ఉన్నవారు తల గోడకేసి కొట్టుకోవడం, చేతితో బలంగా గోడను కొట్టినటువంటి అసాధారణ ప్రవర్తనకు వెళ్తాడు. కారణం వీడియో చూపే ప్రభావం. వీటిని గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలి.

### స్పీచ్ థేరపిస్ట్ శిక్షణ...

ప్రస్తుతం మన సమాజంలో 40 శాతం మంది చిన్నారులు ఐదేళ్ల లోపే టచ్ ఫోన్ చూస్తున్నారు. వీరిలో కనీసం 10 నుండి 20 శాతం మంది వినికిడి లోపం సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు అంచనాకు వచ్చారు. అందువల్ల తల్లిదండ్రులు ఈ అలవాటు ఉంటే వెంటనే మానిపించడం, స్పీచ్ థేరపిస్ట్ ను కలిసి మాటలు మాట్లాడే ప్రక్రియను వేగవంతం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

### ఐదేళ్ల లోపు చిన్నారులకు సెల్ ఫోన్లు ఇవ్వవద్దు..

పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు ఫోన్ లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుకుంటారు. కానీ ప్రమాదాన్ని మాత్రం గుర్తించడం లేదు. సెల్ ఫోన్ చూపించడం వలన మాటలు ఆలస్యం అవుతాయని దాంట్లో సందేహం లేదు. తల్లిదండ్రులు మాట్లాడక, కేవలం ఆయాల సంరక్షణ, బేబీ కేర్ సెంటర్లలో ఉండడం, వారు వీడియోలు చూపించడం కారణంగా మెదడులో మాట్లాడే కణాలు అభివృద్ధి చెందక మాటలు ఆలస్యం అవుతాయి. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పీచ్ థేరపి ద్వారా వారిని సాధారణస్థితికి తెస్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఫోన్ చూపిస్తే ఆ పిల్లవాడు భవిష్యత్తు నాశనం అవుతుం



దని నిపుణులు చెబుతున్నారు.


### ఇలా అధిగమించవచ్చు...

మార్పు అనేది తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి. మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుండే ప్రారంభం అవ్వాలి. సెల్ ఫోన్ వాడడం తగ్గించాలి. అవసరం ఉంటే తప్ప ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు. అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు. అలాగే ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్ ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు బెడ్ రూమ్, డైనింగ్ లలో సెల్ ఫోన్ వాడకుండా ఉండాలి. అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడవద్దు. ప్రతిరోజు కొద్ది సమయం స్క్రీన్ లేని టైం గా డిక్లేర్ చేసుకోవాలి. ఇది ప్రతి ఇంట్లోనూ ఉండాలి. వీటి ద్వారా మెల్లమెల్లగా పిల్లలు యూజెస్ తగ్గుతుంది. చిన్నపిల్లలు సెల్ ఫోన్ ను వాడితే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి.

## సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి...

**డా. మోతిలాల్**

**పిల్లల వైద్య నిపుణులు**



చిన్నపిల్లలు మారం చేస్తున్నారని వారి తల్లిదండ్రులు ఎక్కువగా సెల్ ఫోన్ ఇచ్చి అలవాటు చేస్తున్నారు. తద్వారా చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గజిబిజి జీవితంలో చిన్న పిల్లలు అన్నం తినడానికి మారం చేస్తే కాసేపు వారికి సెల్ ఫోన్ ను తల్లిదండ్రులు అలవాటు చేస్తున్నారు. సెల్ ఫోన్ అలవాటు చేయడం వల్ల వారి పెరుగుదలతో పాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లలు ఏడవకుండా తల్లిదండ్రులు ఫోన్లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుతుంటారు. కానీ ప్రమాదాన్ని గుర్తించడం లేదు. ముఖ్యంగా మానసిక సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. పిల్లలకు మాటలు రావడం కూడా ఆలస్యం అవుతుందంటే సెల్ ఫోన్ లే ముఖ్య కారణం. మరి ముఖ్యంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పూర్తిగా సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు కూడా సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకుంటే మంచిది. పిల్లల తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఫోన్ ను దూరంగా ఉంచి సరదాగా తోటి పిల్లలతో ఆటలు ఆడేలా చూడాలి. ఏది ఏమైనా సెల్ ఫోన్ వల్ల చిన్నారులకు ఆరోగ్యసమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున వాటినుండి దూరం చేసేందుకు తల్లిదండ్రులు సైతం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.